# పేదలపాలిటి ఆశాజ్యోతి విడవలూరు కాలేజి జాతీయ సేవాసమితి




విద్యాలయాలంటే, ఆంధ్రంలో కళాశాలల వంటి వున్నత విద్యాలయాలంటే ఎట్లావుండాలో; అధ్యాపకులు, విద్యార్థులు వివిధంగా వుండాలో; తమ చదువునంధ్యలను, కాలాన్ని ఏ విధంగా సార్థకం చేయాల్నో విడవలూరు కాలేజి కొంతవరకు చాటిచెప్తుంది. సాహితీవేత్త, రచయితలయిన శ్రీ సుదర్శనం చార్య ప్రిన్సిపాల్. కె. సి. కృష్ణయ్య, ఎస్. కృష్ణారెడ్డి వంటి శేవాభి౦వేశంగల లెక్చరర్లు, విద్యార్థులు వున్నారు. అందువల్లే విడవలూరు కాలేజి చదువులోనేకాదు, సేవలో కూడా గుర్తింపును పొందుతున్నది, అభినందనలకు పాత్రమవుతున్నది.

ఈ కాలేజిలో నేషనల్ సర్వీస్‌కోర (జాతీయ సేవాదళం) అనే విభాగం ఏర్పాటుచేయబడి; నటీవమైన, ఆదర్శమైన సేవచేస్తున్నది. పేరులోని 'సర్వీస్' ను క్రియలో చూపుతున్నది. 1968 నవంబరులో ఏర్పడిన ఈ దళంలో 50 మంది

—తొరవ 12 వ పేజీలో

- ⊕ ధాన్యం గిడ్డంగిలో తరగతులు–స్కూళ్ల వార్షికోత్సవ విశేషాలు
- ⊕ జి. ప. కు బట్టేపాడు ప్రశ్నాపత్రం
- ⊕ దేవరాయపల్లెలో వడగళ్లవాన
- ⊕ వెన్నూరు మునసబు దుర్మరణం
- ⊕ కుటుంబనియంత్రణ! వుపన్యాసాలు–హరిజన డేలు, గాంధీ స్మరణలు
- ⊕ ఏరూరు పంచాయతీ విలాపం





భారత దేశ రైతు సోదరులారా!

ఈ బస్తాడు చాలు

పుష్కలంగా పంటలు పండించి రెండు చేతులా ఆర్జించు కుందుకు

ఏమంటే రెండు విధాల పనిచేసే ఈ సోనా ఎరువు SONA FERTILIZER వాడితే మొక్కలు త్వరగా, తీరుగా, బాగా ఎదుగుతాయి.

సోనా అమ్మకం చాలా జోరుగావుంది. కారణం తెలుసా?

సోనాలో మొక్కలకు ముఖ్యంగా కావల్సిన రెండురకాల ఆహారం వుంది. నత్రజనిర్వ స్వతఃసిద్ధ చాలు కార్బియం వున్నందున తక్కువ వాడినా మొక్క ఆరోగ్యంగా, బాగా ఎదుగుతుంది.

సోనాలోని నత్రజని వల్ల మొక్క తీరుగా, త్వరగా పెరుగుతుంది. తరువాతదివే స్వత సిద్ధమైన భూసారాన్ని వృద్ధిచేస్తుంది.

సోనా అన్నిరకాల భూములకు మంచిదే. ముఖ్యంగా చవిటి భూములకు చాలా మంచిది. ఏమంటే దీనిలోని కార్బియం చవిటిపొరను విరిచి భూసారాన్ని వృద్ధిచేస్తుంది.

సోనా ఎరువు వరి, చెరకు, గోధుమ, ప్రత్తి, జొన్న, రాగి, కాయధాన్యాలు, బంగాళాదుంపలు, మొక్కజొన్న, పొగాకు, కాయగూరలు మొ॥ వాటికి పెట్టింది పేరు.

సోనా ఎరువును నిల్వచేసుకుందుకు, రవాణా చేసేందుకు అనువు చాలా తక్కువే. తేమ, నీరు తగిలినా చెక్కు చెదరని పాలిథీన సంచుల్లో ప్యాక్ చేయబడుతోంది.

సోనా నిరపాయమైంది. వాడేటప్పుడు నిల్వ చేసేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ, రక్షణ అక్కరలేదు.

గుర్తుంచుకోండి: రెండువిధాల పనిచేసే యీ సోనా ధర ఈ రకం ఎరువుల్లో కల్లా చాలా తక్కువ. అప్పుడు తక్కువ ఎరువువాడి అద్భుతమైన ఫలితాలను సాధించండి.

సోనా పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు

పూర్తి వివరాలకు వ్రాయండి: సేల్స్ మేనేజర్, ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ డివిజన్. హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్, 4 ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1

